నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు



## రంగాపూర్ అజ్రత్ నిరంజన్ షావలి దర్గా హుండి లెక్కింపు



2



# వల్మిడి ఆలయానికి మరో భద్రాచలంలాగా పేరు ప్రతిష్టలు



- వల్మిడి రామాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి పూజలు..
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ప్రధాన అర్చక పూజారులు

**పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 22:** అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం, శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి మండలం, వల్మిడి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. అనంతరం అక్కడ నిర్వహించిన భజన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ అయోధ్య కు ఉన్నంత చరిత్ర వల్మిడికి ఉందన్నారు . అంతే కాకుండా ఇక్కడ ప్రతిష్టించిన విగ్రహాలను చూస్తే రాముడుని చూసినట్టే ఉన్న చరిత్ర గల ఈ ఆలయాన్ని చూసి చిన్న జీయర్ స్వామి వచ్చి అయినా చేతుల మీద విగ్రహాలను

మిగతా2లో

అధికారులు, ప్రజా ప్రతినిధులు

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 22**

నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని లింగాల మండల సాధారణ సర్వసభ సమావేశం లింగాల మండల ఎంపీపీ లింగమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని లింగాల మండలంలోని అధికారులు మరియు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు వారి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని స్థాయి అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవలను పరిష్కరించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు మరియు లింగాల మండలంలోని లోటతు ప్రాంతాలైన చెంచు పెంటల లోని ఆదివాసి చెంచు ప్రజల

మిగతా2లో

రాహుల్ యాత్రను అడ్డుకోవాలని

# చూడటం సిగ్గుచేటు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 22:** దేశ సంక్షేమం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రను అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్ లు అన్నారు. అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేళ అసోంలో శ్రీశ్రీశంకర్ దేవ్ సత్రా ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం రాత్రి కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

వివరాలు 2లో



# రంగాపూర్ అజ్రత్ నిరంజన్ షావలి దర్గా హుండి లెక్కింపు

- రూ. 4 లక్షల73 వేల 630 ఆదాయం
- గ్రామ సర్పంచ్, దర్గా కమిటీ మత పెద్దల సమక్షంలో హుండి లెక్కింపు
- అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు హాజరు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్, జనవరి 22:** గత ఐదు రోజుల నుండి అజ్రత్ నిరంజన్ షావలి దర్గా జాతర ఉత్సవాలు వేలాది భక్తజనంతో కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. అచ్చంపేట నియోజకవర్గం రంగాపురం దర్గా తండా గ్రామపంచాయతీలో వెలసిన అజ్రత్ నిరంజన్ షావలి దర్గా ఉత్సవాల సందర్భంగా 5వ. రోజు ఉండి లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ విష్ణు, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, దర్గా కుల పెద్దల సమక్షంలో సోమవారం ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం 11 గంటల నుండి ఐదు గంటల వరకు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. జరగను సందర్శించుకుని స్వామివారి ఉండిలో వేసిన రూపాయలు ఐదు రోజులకు గాను రూ. 4 లక్షల



73 వేల 630 ఆదాయం వచ్చినట్లు కమిటీ నిర్వాహకులు మహమ్మద్ రఫీ తెలిపారు.

**..... కొనసాగుతున్న రంగాపూర్ జాతర....**

**– జాతరలో విచ్చలవిడిగా రోగాల బారిన పడిన మేకలు, గొర్రెలు, కోళ్ళ అమ్మకాలు....?**

గత ఐదు రోజుల నుండి అజ్రత్ నిరంజన్ షావలి దర్గా జాతర ఉత్సవాలకు నియోజకవర్గంలో నలుమూలల ప్రజలు సహా కుటుంబ సమేతంగా జాతరకు వస్తున్నారు. అనంతరం దర్గాలో స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తిరుగు ప్రయాణంలో పిల్లలకు ఆట వస్తువులు, రంగుల రత్నం, బ్రేక్ డాన్స్, చిన్నపిల్లల ఆట వస్తువులను ఇప్పిస్తూ జాతరలో ఆనంద ఉత్సవంలో మునిగితేలుతున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా అచ్చంపేట పోలీస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ కూడా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పకడిబంది చర్యలు తీసుకున్నారు.

**.... జాతరలో రోగాల బారిన పడిన మేకలు, గొర్రెలు, చికెన్ అమ్మకాలు.....**

రంగాపూర్ జాతరలో మటన్, చికెన్ వ్యాపారులు తమ ఇష్టానుసారంగా అధిక రేట్లకు విక్రయిస్తూ రోగాల బారిన పడిన మేకలను, గొర్రెలను, కోళ్లను కోసి అమ్మకాలు చేపడుతున్నారు. మటన్ ధరలు ఒక్కో కీలోకు రూ. 900 నుండి 800, చికెన్ కిలో రూ. 300 అమ్ముతూ వచ్చిన వారి జేబులను గుల్ల చేస్తున్నారు. జాతరలో విచ్చలవిడిగా రోగాల బారిన పడిన మటన్, చికెన్ అమ్మకాలు కొనసాగిస్తుంటే సంబంధిత ఫుడ్ విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. అనారోగ్యం న్ గా ఉన్న మేకలు, గొర్రెలు, కోళ్లను తీసుకొచ్చి తమ ఇష్టానుసారంగా వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై కొరడా రులిపించి వలసిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.

# అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి పరిష్కరించే సంబంధిత అధికారులు మరియు మండల ప్రజా ప్రతినిధులు కూడా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. అదేవిధంగా రానున్న రోజుల్లో వేసవికాలంలో ఏ గ్రామాల్లో కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలని మందిక శాఖ అధికారులకు ఆదేశించడం జరిగినది అదేవిధంగా చెంచుపెంటల్లో కూడా వారికి ప్రతిరోజు మంచినీటి సౌకర్యం కల్పించాలని మరియు అదే విధంగా ఐటీడీఏ ద్వారా వారికి అందిస్తున్న రేషన్ సరుకులను ప్రతినెల అదే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. తధానంతరము ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొట్టమొదటిసారిగా లింగాల మండలం సర్వసభ సమావేశానికి వచ్చినందుకు లింగాల మండల ప్రజాప్రతినిధులు



అధికారులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లింగాల మండల సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీ వార్డ్ నెంబర్లు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొనడం జరిగినది.

# మల్లు రవికి క్యాబినెట్లో స్థానం పట్ల హర్షం

- ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి
- జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ జూలూరు సత్యనారాయణ

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) :**
చారకొండ వెంకటేష్, జనవరి 22:

కాంగ్రెస్ పార్టీలో చురుకుగా కొనసాగుతున్న డాక్టర్ మల్లు రవి కి ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సలహాదారునిగా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జూలూరు సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ మల్లు రవి కాంగ్రెస్ పార్టీలో ఎనలేని సేవలు చేస్తూ పార్టీని బలోపేతం లో ముందుకు నడిపిస్తూ పార్టీ తన ఊపిరిగా భుజస్కందాల మీద మోస్తూ ముందుకు తీసుకు వెళుతున్న నాయకుడిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఢిల్లీలో ప్రత్యేక స్థానం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాతూ, హర్షం వ్యక్తం చేశాడు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం మల్లు రవి కేబినెట్లో ప్రత్యేక సలహాదారునిగా సోమవారం ప్రకటన ఇచ్చి నియమితులు చేయడంపై ఆయన వ్యక్తం చేశాడు. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా నుండి రెండుసార్లు ఎంపీ, జడ్చర్ల నుండి ఒకసారి ఎమ్మెల్యే పదవి బాధ్యతలు చేపట్టిన మల్లు రవికి ఢిల్లీలో





న్యాయమైన స్థానం కల్పించడం శుభ పరిణామం అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. 20 సంవత్సరాల నుండి పార్టీని అంచలంచెలుగా బలోపేతం చేస్తూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు తెచ్చేలా ఎమ్మెల్యే వంశీకృష్ణ అహర్నిశలు కృషి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గుర్తించి ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవిలో అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# వల్మిడి ఆలయానికి మరో భద్రాచలం లాగా పేరు ప్రతిష్టలు



(మొదటిపేజీ తరువాయి)

ప్రతిష్ట చేశారు. వల్మిడి ఆలయం పునః నిర్మాణం కోసం ఆనేక మంది సహాయ సహకారాలు చేశారు. ప్రతి ఎటా శ్రీరామ నవమికి ఇక్కడికి వచ్చి కళ్యాణం లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ గుడి అభివృద్ధి కోసం మాజీ సిఎం కెసిఆర్ గారు అనేక నిధులు ఇచ్చారని , వల్మిడి ఆలయానికి రానున్న రోజులల్లో మరో భద్రాచలం లాగా పేరు ప్రతిష్టలు సంతరించుకుంటాయన్నారు . ఈ కార్యక్రమంలో రామచంద్ర శర్మ మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాహుల్ యాత్రను అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటు



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 22:** దేశ సంక్షేమం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రను అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్ లు అన్నారు. అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేళ అసోంలో శ్రీశ్రీశంకర్ దేవ్ సత్రా ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం రాత్రి కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నాగావ్‌లో ఉన్న ఆలయాన్ని రాహుల్ గాంధీ సందర్శించేందుకు వెళ్తుండగా బిజెపి నాయకుల ప్రోద్బలంతో పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఎవరు ఆలయాన్ని సందర్శించాలో ప్రధాని మోదీ, బీజేపీ నాయకులు నిర్ణయిస్తారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రజల కోసం పోరాటం చేస్తున్నారని బెదిరింపులు, తాటాకు చప్పుళ్ళకు భయపడ పోరన్నారు. బిజెపి నాయకులు జోడోయాత్రను అడ్డుకోవాలని కాంగ్రెస్ జెండాలు, బ్యానర్లు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. కానీ, ఇది రాహుల్ గాంధీ వ్యక్తిగత యాత్ర కాదని, దేశ ప్రజలకు బిజెపి నుంచి విముక్తి కలిగించడం కోసం చేస్తున్న యాత్ర అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు నర్కూటి గజానంద్,తూనం రోజా ప్రభుదాస్, భూసాని రాము, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష,మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, అచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, జలగం శ్రీనివాస్, చెవిటి సధాకర్,సమ్మయ్య గౌడ్, తూనం శ్రావణ్, అశోక్ రెడ్డి,అలువాల సోమయ్య, జంజీరాల మనోహర్,నల్లపు రాజు, జాటోత్ రవి నాయక్,వనం మోహన్,ముద్దసాని సురేష్, బచ్చలి లక్ష్మణ్, కుశాల్, లింగన్న గౌడ్, రాయిపల్లి రాజు,వెంకటాచారి, రాంబాబు, రామ్మూర్తి, మహేష్ యాదవ్, హేమంత్ నాయక్, అభిరామ్, భరత్, రాములమ్మ, నరేష్, సురేందర్, అజయ్, అజిమ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ బాలికల విద్యాలయంలో క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 22**
నాగర్ కర్నూల్ జిల్లా లింగాల లింగాల మండలం పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి బాలికల కస్తూరిబా గాంధీ కళాశాలలో నిర్వహిస్తున్న డివిజన్ లెవెల్ క్రీడా క్రీడలలో భాగంగా కస్తూరిబా గాంధీ కళాశాల యజమాన్యం అవగాహన మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ నేడు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అదేవిధంగా క్రీడల్లోమహిళలు ఉన్నటువంటి పి.టి.ఉష,సానియా మీర్జా, సింధు నేహా అగర్వాల్, మొదలైన వాళ్లు అంతర్జాతీయ స్థాయిలో మన భారతదేశానికి మంచి పేరు ప్రాముఖ్యత తీసుకువచ్చారని వాళ్ళని ఆదర్శంగా తీసుకొని నేటి బాలికలు ముందుకు సాగాలని తెలిపారు. మరియు బాలికలు ప్రతిరోజు ఉదయాన్నే వ్యాయామము తప్పకుండా పాటించాలని అటు క్రీడా కూటల్లో ఉద్యోగ



అవకాశాలు లభిస్తాయి కాబట్టి మహిళా ఇవి భాగము నుండి ఉద్యోగాలు సంపాదించే విధంగా పాటుపడాలని వారిని ప్రోత్సహిస్తూ క్రీడను ప్రారంభించడం జరిగినది.

**బేటి బచావో- బేటి పడావో**

కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బేటి బచావో బేటి బడావో కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ నేటి తరానికి మహిళలు ఎంతో ప్రాముఖ్యమని ప్రపంచంలో మహిళలు ఉంటేనే ప్రపంచమను కూడా ఉంటుందని కాబట్టి అందరూ బాలికలను బ్రతికించు బాలికలను చదివించు అనే నినాదముతో ముందుకు వెళ్లి మహిళా సమాజాన్ని కాపాడాలని తెలియజేస్తూ మహిళలు లేనిదే ఈ సృష్టి లేదని అదేవిధంగా ఏర్పాటుచేసిన బతికించు బాలికను అనే సంతకాల సేకరణ సంతకము చేయడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల యజమాన్యం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# అయోధ్యలో బాల రాముని ప్రతిష్టాపన

## ● బైక్ ర్యాలీలతో ఊరూరా శ్రీరాముని స్మరణంతో ఊరేగింపు



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 22:**
అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట మన కార్యక్రమం సందర్భంగా మన్ననూరు గ్రామంలో సోమవారం రాముల వారి విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి, అష్టోత్తర శతనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం మొత్తం శుభ్రం చేసి, మామిడి తోరణాలతో అలంకరించి, కర సేవల్లో పాల్గొన్నరు. ఈ సందర్భంగా పులిజాల సేకరణ శాలువాలతో సత్కరించి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా భక్తులు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు శంభు వెంకటరమణ మాట్లాడుతూ.... 500 సంవత్సరాలుగా ఉన్న హిందువుల కల నెరవేరిందన్నారు. అయోధ్య జన్మభూమిలో గుడిని కూల్చి బాబర్ మసీద్ నిర్మాణం చేశారని, కానీ చరిత్ర ఆధారాలుగా పురావస్తు శాఖలు తవ్వకాలలో హిందూ దేవాలయానికి సంబంధించిన శిలలు, విగ్రహాలు లభించడంతో బయటపడ్డావన్నారు. అత్యున్నత సుప్రీంకోర్టు అయోధ్యలో హిందువులదే గుడి ఉన్నట్లు స్పష్టత తెల్లిందన్నారు. చరిత్ర ధారాలతో ఆ భూమిని హిందువులకే కేటాయిస్తూ, మజీద్ కు వేరే స్థలం ఐదు ఎకరాలలో కట్టుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు. అదేవిధంగా జనవరి 12 తారీఖు నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేవలం కొబ్బరి నీళ్లు తాగే నేల మీద పడుకొని ఈరోజు వరకు దీక్ష చేశాడన్నారు. బాల రాముని విగ్రహ ప్రతిష్ట అయిన తర్వాత తీర్థం తీసుకొని ఆ దీక్ష విరమింప చేశాడన్నారు. అయోధ్య వివాదం 500 సంవత్సరాలదని అది విడిపోయిందని, ప్రపంచంలోనే అతిపెద్ద దేవాలయంగా 25 ఏళ్ల వరకు పిడుగు పడిన పకృతి అభంతరాలు ఎన్ని వచ్చిన చెక్కుచెదరకుండా గుడిని నిర్మించారని అన్నారు. సోమవారం వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు జరుపుకుంటున్నామని వ్యాఖ్యానించారు. మన తాతలు చూడలేని అదృష్టం మనకు దక్కిందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శోభాయాత్ర కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పిట్టల సురేష్, సర్పంచ్ శ్రీరామ్, పులిజాల శేఖర్, సంభు వెంకటరమణ, జూలూరు సత్యనారాయణ, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాసరయ్య, బాలకృష్ణ, రాజు నాయక్, శరన్, మాజీ ఎంపీపీ సంబు శోభ, జయమ్మ, ప్రభావతమ్మ, ఇందిర, దీపిక, సరస్వతి, సంబు శ్రీనివాసులు, చంద్రమౌళిలతో అటు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో రామభక్తులు పాల్గొన్నారు.

**....గ్రామ గ్రామాన ఊరూరా బైకులతో భారీ ర్యాలీ......**

అయోధ్య లో శ్రీరామ మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పల్లెలు పట్టణాలలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించుకున్నారు. ప్రధాన ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. కొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన రహదారుల వెంట కాషాయపు జెండా పెట్టుకొని శ్రీరాముని స్మరించుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎక్కడ కూడా అవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది.



## శ్రీ అభయాంజనేయ స్వామి మరియు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయాలలో ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ జనవరి : 22 (నేటి ఫోకస్ న్యూస్):** అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శ్రీ అభయాంజనేయ స్వామి మరియు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ డి జి హై స్కూల్‌లో అయోధ్య రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు



**మిర్యాలగూడ జనవరి : 22 (నేటి ఫోకస్ న్యూస్):** కోట్లాదిమంది ప్రజల స్వప్నం సకారం అయింది, అయోధ్యలో బాలరాముడు కొలువుదీరాడు. ఈ సందర్భాన్ని పాఠశాల ప్రిన్సిపల్ పుట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ అతిపురాతన హిందూ నగరాలలో అయోధ్య ఒకటి. రామాయణంలో ఈ నగరవైశాల్యం 250 చదరపు కిలోమీటర్లుగా వర్ణించబడింది. కోసలరాజ్యానికి రాజధాని అయోధ్య. ఇది పతితపావని అయిన గంగానదీ తీరంలో ఉంది. అలాగే సరయూనది కుడివైపున్నది. అయోధ్యను రాజధానిగా చేసుకుని సూర్యవంశరాజైన ఇక్ష్వాకు కోసలరాజ్యాన్ని పాలించాడు. 63వ సూర్యవంశరాజైన దశరథుడి రాజ్యసభగా అయోధ్య ఉంది. దశరథుడి కుమారుడే శ్రీరాముడు అని వివరించారు. అదేవిధంగా అయోధ్యలో ముఖ్యమైన ప్రదేశాలు సరయూనది స్నానఘట్టం, రామజన్మభూమి ఆలయనిర్మాణ ప్రదేశం, అన్నదాన సమాజం, కౌసల్యాదేవి మందిరం, హనుమద్ మందిరం, వాల్మీకి మందిరం, కనక మహల్, హనుమదాలయం, రామజన్మ భూమి అని వర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇంచార్జ యస్.ఎల్ రణధీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన యస్.ఐ నరేష్

**మాడుగులపల్లి జనవరి : 22 (నేటి ఫోకస్ న్యూస్)**



మాడ్గులపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆద్వర్యం లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్ యస్.ఐ నరేష్ మరియు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, 35వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, గూడురు గణపతి శ్రీను, భట్టు అర్జున్ రెడ్డి, మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పడమటి అంజన్న ఆశీర్వాదాలతో నన్ను గెలిపించండి : వంశీచందర్ రెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 22**
మక్తల్ పట్టణంలోని భక్తుల కోరికలు తీర్చే పడమటి అంజన్న స్వామి ఆశీర్వాదం తీసుకున్నాను. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను గెలిపించండి అంటూ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మక్తల్ పట్టణంలో నిర్వహించిన ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశానికి వంశీచందర్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీహరి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నేతలు వంశీ చందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి తదితరులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి వంశీచందర్ రెడ్డి పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అటు నుండి భారీ ర్యాలీతో ద్వారకామాయి ఫంక్షన్ హాల్ కు చేరుకొని అక్కడ ఎమ్మెల్యే శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తల సమావేశంలో వంశీచందర్ రెడ్డి మాట్లాడారు. పార్టీ కోసం పనిచేసే నాయకులను , కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేకూరుస్తుందని వంశీచందర్ రెడ్డి చెప్పారు. ఇందులో భాగంగానే ఎన్నో సంవత్సరాల పాటు పార్టీని నమ్ముకున్న ఎమ్మెల్యే శ్రీహరికి మీరందరూ పడమటి అంజన్న స్వామి ఆశీర్వాదాలతో భారీ మెజార్టీతో గెలిపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పార్టీ అభ్యర్థులు గెలిచారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అంజన్న స్వామి ఆశీర్వాదాలు తీసుకున్న నన్ను కూడా ఆదరించి గెలిపించండి అని వంశీచందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు తీసుకున్నారు. ఆయన ప్రతిష్టను పెంచేలా .. మన ఉమ్మడి పాలమూరు జిల్లా ఘనతను చాటేలా ఎన్నికల్లో పనిచేసి నన్ను గెలిపించాలి అని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 12 కు తగ్గకుండా స్థానాలను గెలిపించుకొని పోరాట యోధుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దామని విజ్ఞప్తి ఎమ్మెల్యేలు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి తదితరులు ప్రసంగించారు.కార్యక్రమంలో నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి, నేతలు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి , బాలకృష్ణ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ వనజ .ఆంజనేయులు , మక్తల్ నియోజకవర్గ మండలాల మండల అధ్యక్షుడు, అధ్యక్షుడు, టౌన్ అధ్యక్షుడు, నారాయణపేట్ జిల్లా కార్యవర్గం,పలు గ్రామాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యువ నాయకుని సంతాప సభ



**అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 22**
యూత్ కాంగ్రెస్ నాయకుడు ధారగోని వెంకటేశ్ సంతపసభ బి కే తిరుమలకు గ్రామంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సంతాప సభకు పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ తాలూకా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో రకాలుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేశాడని వారు మరణించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు కలిగిందని ఈ సందర్భంగా వారి బాధను వ్యక్తపరచడం జరిగినది అదేవిధంగా వారికి నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాల రాముని ప్రతిష్ట ప్రత్యేక కార్యక్రమాలు



**మాదుగులపల్లి జనవరి : 22 (నేటి ఫోకస్ న్యూస్)**
అయోధ్య లో బాల రాముని ప్రతిష్ట సందర్భంగా సోమవారం మాదుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామ పరిధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బాల రాముని ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా ఆలయంలో నిరంతర తారక మంత్రం హనుమాన్ చాలీసా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షితలతో అర్చకులు భక్తులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమం లో జూలకంటి భూపాల్ రెడ్డి, తుమనగోటి వేణు, గద్దం పాపి రెడ్డి, జాన్ రెడ్డి, నాగరాజు, మహేష్, చంద్రారెడ్డి, చందు మరియు భక్తులు భారీగా అదేవిధంగా అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ మొదటి వార్షికోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 22**
అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చెట్టుకింది అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ మొదటి వార్షికోత్సవ కార్యక్రమ కరపత్రం వాల్ పోస్టర్లు నల్లమల ముద్దు బిడ్డ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు,అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహానుభావుడు, ప్రపంచ మేధావి అని మాట్లాడారు. ఈ నెల 26 తేదిన మొదటి వార్షికోత్సవం కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చత్రు నాయక్,మాలమహానాడు యూత్ జాతీయ ఉపాధ్యక్షులు డా,పెరుముల రాజేష్,అంబేద్కర్ సంఘ నాయకులు రాజేష్ నాయక్,ఇమ్మడి కుమార్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల ఎమ్మెల్యే మరో సంచల నిర్ణయం




**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 22**
జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మరో సంచలనానికి తెర లేపారు.ఇదివరకే నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరిస్తూ నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టి అక్రమార్కుల పాలిట యమదూతగా మారారు.తాజాగా జడ్చర్ల నియోజకవర్గంలో బెల్ట్ షాపుల నిర్వహణ నిషేధిస్తున్నట్లు ప్రకటించి నియోజకవర్గం తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనానికి ఆయన తెర లేపారు.ఆదివారం జడ్చర్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తో కలిసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ.. జడ్చర్ల నియోజకవర్గంలో ఫిబ్రవరి 1 నుంచి బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.రాబోయే వారం రోజుల్లో బెల్ట్ షాపుల నిర్వాహకులు తమ వద్ద ఉన్న స్టాక్‌ను విక్రయించుకోవాలని ఆ తర్వాత బెల్ట్ షాప్‌లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు చేపడతామని బెల్టు షాపులకు వైన్ షాపుల మద్యాన్ని విక్రయిస్తే వైన్స్‌షాప్ ల లైసెన్సులను రద్దుచేసి ఆ షాపులను సీజ్ చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.